# Inauguration of Coaching Classes for UGC – NET / SET

తేది:05.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజిసి నెట్/సెట్ కోచింగ్ తరగతులను బుధవారం వర్సిటీ యుజిసి రెమిడియల్ కోచింగ్ సెంటర్ కోఆర్డినేటర్ డా.ఎస్.విజయవర్ధిని ఆధ్వర్యంలో| వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు ప్రారంభించారు. ఈ ప్రారంభ సమావేశంలో ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... ఈ ప్రాంత విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్‌లో అధ్యాపకులు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని వారిలో భాషా నైపుణ్యాలను, అకడమిక్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. కుప్పం వంటి వెనుకబడిన మరియు గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కోచింగ్ ఒక వరం లాంటిదన్నారు. టీచింగ్ యాటిట్యూడ్, హైయర్ ఎడ్యుకేషన్ పాలసీ, డేటా ఎంటర్‌ప్రెటేషన్, వర్బల్ అండ్ నాన్‌వర్బల్ తదితర అంశాలపైన ఈ కోచింగ్ దృష్టి సారిస్తుందన్నారు. కోర్డినేటర్ డా.ఎస్.విజయవర్ధిని మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా ఈ కోచింగ్‌కు కోఆర్డినేటర్‌గా తన అనుభవాలను చెప్తూ.. చాలా మంది విద్యార్థులను నెట్/సెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ శిక్షణా శిబిరంలో ఇక్కడ విద్యార్థులే కాక బయటి నుంచి కూడా చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య శారద, ఆచార్య సి.హచ్‌వి.రాజేంద్రప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డెయ్య, డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




DRAVIDIAN UNIVERSITY
KUPPAM - 517426
Inauguration of
Coaching Classes for UGC-NET / SET
2019-2020
All are Welcome
UGC – Remedial Coaching Schemes
for SC/ST/OBC/Minority Students


DRAVIDIAN UN
KUPPAM - 517
Inauguration o
Coaching Classes for
2019-20
All are Welco

